 22/3/2023 ~~ఈ~~ఈనాడు



ప్రసంగిస్తున్న రాహుల్ హెగ్డే. చిత్రంలో శ్రీనివాసరావు, విద్యానందు, శంకర్‌రాజు

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విద్యానగర్: వాహనం నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ డీసీపీ బీకే రాహుల్ హెగ్డే సూచించారు. మంగళవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ శివం రోడ్డులోని ఏటీఐ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. అతి వేగం ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు. వాహనం నడిపేటప్పుడు.. కుటుంబ సభ్యులు మీపై ఆధారపడిన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. సంస్థ ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాసరావు, ఉప సంచాలకులు విద్యానందు, బేగంపేట ట్రైనింగ్ సెంటర్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు, కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.